విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అభివృద్ధి పథంలో రావులపాడు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రావులపాడు పంచాయతీ అభివృద్ధి పథంలో పరవళ్ళు తొక్కుతోందని వైసీపీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఆ సర్పంచ్ గోళ్ల సోమేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోళ్ల మాట్లాడుతూ తను రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టినప్పటి నుండి నేటి వరకు ఆ సర్పంచిగా మూడు విడతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని, తన సతీమణి శ్రీదేవి రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారని మొత్తంగా 5 పర్యాయాలు సర్పంచిగా ఆ గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చేనని అన్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ కార్యాలయంను మండల పరిషత్ నిధులు రూ4 లక్షలతో అభివృద్ధి, జగనన్న కాలనీలో 50 ఇంటి స్థలాలలో,ఇంటి నిర్మాణాలు ప్రారంభించామని అన్నారు.

రైతు సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి



విశాలాంధ్ర-చల్లపల్లి : రైతుల సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి పేర్కొన్నారు. మండల పరిధిలోని వక్కలగడ్డ పిఎసిఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల, రూ.40 లక్షలతో నిర్మించిన ఎంపిఎఫ్‌సి గోడౌన్‌ను సోమవారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. సహకార వ్యవస్థ బలోపేతంగా ఉంటేనే రైతాంగం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా పనిచేస్తూ వక్కలగడ్డ సహకార సంఘం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కిసాన్‌సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే వ్యక్తులు ఉన్నప్పుడే సహకార సంఘాల అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు సంఘసభ్యుల సహకారంతోనే వక్కలగడ్డ సొసైటీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. సీపీఐ జాతీయ నాయకురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ సహకార వ్యవస్థ బలోపేతంగా ఉంటేనే రైతాంగం అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. పీఏసీఎస్ అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వివి ఫణి కుమార్, కేడీసీసీ బ్యాంకు సీఈవో ఏ శ్యామ్ మనోహర్, అకాడమీ డైరెక్టర్ నజరానా, జడ్పిటిసి రాజులపాటి కళ్యాణి, ఘంటసాల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్ వల్లూరి ఉమ, సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

25న కృష్ణాజిల్లాలో సీపీఐ బస్సుయాత్ర

విశాలాంధ్ర-ఉయ్యూరు: 'రాష్ట్రాన్ని కాపాడండి-దేశాన్ని రక్షించండి' నినాదంతో సీపీఐ బస్సుయాత్రను నిర్వహిస్తున్నారని ఈనెల 25న జిల్లాలోకి యాత్ర ప్రవేశిస్తుందని, యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లులో సోమవారం సీపీఐ నేతలు బస్సుయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ఎండగడుతూ విస్తృత ప్రచారం చేయడంతో పాటు, ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఈయాత్ర ద్వారా చైతన్యం కలుగుతుందని తాతయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నియంతృత్వ, అప్రజాస్వామ్య, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకు సన్నద్ధమవ్వాలని సీపీఐ జిల్లా నేత మేరుగ విజయ్‌కుమార్ అన్నారు. ఈనెల 25న జిల్లాలోకి, పెనమలూరు నియోజకవర్గం లోకి బస్సుయాత్ర ప్రవేశిస్తుందని నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరశింహరావు అన్నారు. ఇందులో గ్రామ కార్యదర్శి బండి వెంకటరత్నం, సీనియర్ నేత మర్రి ముత్యాలు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

25న మచిలీపట్నంలో రౌండ్‌టేబుల్ సమావేశం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 'రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి' నినాదంతో సీపీఐ బస్సుయాత్రలో భాగంగా ఈనెల 25వ తేదీన మచిలీపట్నంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తారని, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయం మోదుమూడి శ్రీహరిరావు భవనంలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నేతృత్వంలో ప్రారంభించిన బస్సుయాత్ర 24వ తేదీన ఎన్టీఆర్ జిల్లా ముగించుకుని 25వ తేదీన కృష్ణాజిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గూడూరు వద్ద స్వాగతం పలికి మచిలీపట్నంలోని లక్ష్మీటాకీస్ సెంటర్లోని ఎన్‌కన్వెన్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని అన్నారు. ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, టీడీపీ పోలిట్ బ్యూరో, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, చలసాని అజయ్‌కుమార్, సుంకర రాజేంద్రప్రసాద్, ముప్పాళ్ళ సుబ్బారావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లివిల్సన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతీన్, తదితర నాయకులు పాల్గొని రాజ్యాంగ పరిరక్షణపై ప్రసంగిస్తారని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు, మహిళా సమాఖ్య కార్యదర్శి ఓడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

పెడనలో అక్రమ కట్టడాల తొలగింపు

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో 20వ వార్డు గూడూరు రైల్వేగేట్ వద్ద నిర్మించిన అక్రమ కట్టడాలను మున్సిపల్, ముడా అధికారులు సోమవారం తొలగించారు. ఒక వ్యక్తి రైల్వే గేట్ వద్ద భవనాన్ని నిర్మించారు. అనుమతించిన ప్లానుకు విరుద్ధంగా ఆ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భవనాన్ని ఆనుకొని అరుగులు మెట్లు నిర్మించాడు. దీంతో ఆ వ్యక్తి అక్రమంగా నిర్మించిన అరుగులు మెట్లు జెసిపి సహకారంతో పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు తొలగించారు. ఈ తొలగింపు కార్యక్రమంలో ముడా అధికారులు ఏపీవో మల్లికార్జునరావు, జేపీవోలు సుజన, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారి యేసుబాబు, పెడన ఏఎస్ఐ సురేష్ కుమార్, పోలీసులు సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్పందన అర్జీలను నాణ్యత ప్రమాణాలను విధిగా పాటిస్తూ సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్‌సిఎస్‌డిసి శివనారాయణరెడ్డిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను, సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన 27 హామీలను అమలు చేసేందుకు వీలుగా సంబంధిత శాఖ అధికారులు వారి రికార్డులను ప్రతిపాదనలను కాజా స్థితిగతులను వివరిస్తూ ముఖ్య ప్రణాళిక అధికారికి వెంటనే పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు,డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ముడా కార్యదర్శి సరళావతి, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తహేరా సుల్తానా, డి ఎస్ ఓ పార్వతి, డి సి హెచ్ ఎస్ ఇందిరా దేవి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, సర్వే భూ రికార్డుల ఏడి రంగారావు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ్ కుమారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

ప్రజల యొక్క సమస్య ఏదైనా వాటిని చట్టపరిధిలో పరిష్కరించడానికి కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిత్యజీవితంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తారని, అలా న్యాయం కోసం అర్జించే ప్రజల యొక్క సమస్యలను తీర్చడం మన ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పీ అన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్య తీవ్రత ఆధారంగా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి, ఆ సమస్యలను పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వైఎస్ఆర్ చేయూత లబ్ధిదారుల పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి : వైయస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ బీసీ మహిళలకు అందించే ఆర్థిక సహకారం చేయూతకు లబ్ధిదారుల ధ్రువ పత్రాల పరిశీలన సోమవారం ప్రారంభమైంది. ఈనెల 31వ తేదీవరకు జరిగే ఈ పరిశీలన అనం తరం 45 నుంచి 60 సంవత్సరాల ఆయా సామాజిక వర్గాల మహిళలకు నాలుగవ విడతగా అందించే రూ.18, 750ల కోసం ఆయా మహిళల కుల, ఆదాయధృపత్రాల పరిశీలన సచివాలయాలలో కొన సాగింది. మొవ్వ మండలంలోని 16 సచివాలయాల లో 4,030 మంది లబ్ధిదారులు ఉన్నారు. దీనిలో భాగంగానే కూచిపూడి సచివాలయంలో 280 మహిళ లబ్ధిదారుల ధృపత్రాలను వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు పరిశీలించి ఆయా లబ్ధిదారులతో ఫోటోతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

నాళం వాసుదేవరావు మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి ఆర్యవైశ్య ప్రముకులు నాళం వాసుదేవరావు(94) అగ్రహారంలోని స్వగృహంలో సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వాసుదేవరావు అల్లుడు. వాసుదేవరావు భౌతికకాయాన్ని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, మాజీ సర్పంచ్ సజ్జా వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అన్నవరపు పాండురంగారావు, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర నేత జల్లూరు ప్రసాద్ ప్రభృతులు సందర్శించి నివాళులు అర్పించారు. నేత్రదానం : వాసుదేవరావు కోరిక మేరకు కుమారులు సురేంద్ర గుప్తా, కేశవకుమార్లు నేత్రదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకువచ్చారు. నాగాయలంక సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కనిగంటి నారాయణల పర్యవేక్షణలో విజయవాడ ఎల్వి.ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ చల్లపల్లి వచ్చి వాసుదేవరావు నేత్రాల నుండి కార్నియాలను సేకరించారు. సుదర్శి మానవతా సేవాసంస్థ ద్వారా చేసిన 183వ నేత్రదానం ఇది.

చంద్రబాబు హయాంలోనే రైతులకు మేలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : చంద్రబాబు హయాంలోనే రైతులకు మేలు జరుగుతుందని ఆయనే సీఎంగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కృష్ణాజిల్లా కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్న వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమని,వైసీపీ పాలనలో రైతులు విసిగిపోయారని కనీసం ధాన్యం కొనుగోలు సమయంలో డబ్బులు చెల్లించేందుకు రైతులను ఏళ్ల తరబడి తిప్పించుకుంటున్నారని చంద్రబాబు పాలనలోనే రైతులకు మేలు చేకూరుతుందన్నారు. చంద్రబాబు రాజమండ్రి మహానాడులో విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలో రైతులకు ఏడాదికి 20వేల ఆర్థిక సాయం అందిస్తామని వాగ్దానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పివి ఫణి కుమార్, పి. లక్ష్మణ్, బడే రమణ, ఈమని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి గంగానమ్మ దేవాలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ గ్రామంలోని గంగానమ్మ 6 వవార్షిక సంబరాలు ఈ నెల 24 నుంచి 27వ తారీకు వరకు నాలుగు రోజులు పాటు నిర్వహించడం ఉన్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు. 24 నుంచి 26వ తారీకు వరకు అమ్మవారు (ఘటం) ఊరేగుతూప్రతి ఇంటి వద్దకు వెళ్లతారని, 27వ తారీకు రాత్రి 7 గంటలకు ఆలయంలో ప్రవేశిస్తారని తెలిపారు. 27న కుంభాభిషేకం, ప్రసాదాల వితరణ, మొక్కుబడులు చెల్లింపులు తదితర కార్యక్రమాలను కొనసాగుతాయని ఈ సందర్భంగా వేరే దూరప్రాంతాలలో స్థిరపడిన మండవవారి ఆడపడుచులు తమ కుటుంబాలతో తరలి వస్తారని ఆలయ నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ముగిసిన ఓటరు సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో కొనసాగుతున్న సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఎన్నికల కమిషనర్ ఆదేశాల తో గత నెల 21న ప్రారంభమైన సర్వేలో పోలింగ్ కేంద్రాధికారులు గ్రామాలలో తమకు కేటాయించిన ప్రాంతాలలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరుకు సంబంధించిన వివరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు సర్వేఅక్కడక్కడ తెలుగుదేశం, జనసేనపార్టీ నాయ కులు ఆయా పార్టీల అధిష్టాన వర్గం ఆదేశాల మేరకు పరిశీలించారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని 21 గ్రామాలలో గల 54 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ కేంద్ర అధికారులు (బి. ఎల్. ఓ)సర్వే నిర్వహించారు. దీనిలో చేర్పులు, మార్పులు, 18 సంవత్స రాలు నిండిన యువతను తగిన ఆధారాలతో కొత్త ఓటరు గా నమోదు చేయటం, తొలగింపులు లాంటి కార్యక్రమాలను నిర్వహించగా మండల తాసిల్దార్ సిహెచ్ వీరాంజ నేయ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ గోపాలరావు. వేరువేరుగా పరిశీలించారు.

నదిలో బోటు తిరగబడి తల్లి, పిల్లలు మృతి

విశాలాంధ్ర-నాగాయలంక : వేటకు బయలు దేరి ప్రమాదవశాత్తునదిలో పడవ బోల్తా పడి తల్లితో పాటు ఇరువురు పిల్లలు మృతి చెందిన సంఘటన నాగాయలంక ఈలచెట్ల దిబ్బ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యుల సమాచారం మేరకు వివరాలు నాగాయలంక మండలం ఈతలచెట్టు దిబ్బకు చెందిన కొక్కిలిగడ్డ సోంబాబు ఆదివారం భార్య, పిల్లలతో కలసి వేట చేసుకుంటూ అత్తవారి గ్రామమైన బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం ముత్తాయపాలెంకు ఆదివారం బయలుదేరారు. సాయంత్రం సమయానికి నిజాంపట్నం హార్బర్ సమీపానికి రాగానే అలల తాకిడికి ఒక్కసారిగా పడవ బోల్తాపడింది. ఈ ఘటనలో సోంబాబు క్షేమంగా ఒడ్డుకు చేరగా... అతని భార్య సాయివర్ధిక (25), కుమారులు తన్విష్ కుమార్ (8), తరుణేశ్వర్ (11 నెలలు) గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న మెరైన్ సీఐ రవికిరణ్, ఎస్‌ఐలు శ్రీనివాసరావు, ఉజ్వల్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మూడు బృందాలుగా ఏర్పడి గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపటగా సోమవారం మృతుల ఆచూకీ లభ్యం అయ్యింది.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-పెనమలూరు : ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను చేపడుతున్న ప్రభుత్వంపై ఉద్యమించి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఎస్టీయూ పనిచేస్తోందని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి ఇమ్మానుయేల్ అన్నారు. సోమవారం ఎస్టీయూ నాయకులు మండలంలోని కానూరు, తాడిగడప, పెదపులిపాక గ్రామాలలో పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరం ఐక్యఉద్యమాలతో సమస్యలను సాధించుకుందామని ఐక్యతతోనే ప్రభుత్వ మెడలు వంచగలమని పిలుపునిచ్చారు. సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 117 రద్దు చేయాలని, ఉద్యోగుల డీఏలను సకాలంలో చెల్లించాలని, బదిలీ మరియు ప్రమోషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సభ్యత్వ క్యాంపైన్‌లో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి పీకా ఇమ్మానియేలు, జిల్లా ఉపాధ్యక్షులు పివి.కృష్ణమోహన్, పెనమలూరు మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖలిక్, మీర్జా హసన్ నైన్, విజె డానియల్, జోసఫ్‌కుమార్, స్వరూప రాజు పాల్గొన్నారు.

అందుబాటులోకి మనుబోలు- గూడూరు 3వ లైన్

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : విజయవాడ - గూడూరు మధ్య జరుగుతున్న ట్రిప్లింగ్ పనుల్లో భాగంగా మనుబోలు- గూడూరు స్టేషన్ల మధ్య పనుల పూర్తి కావటంతో వినియోగంలోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. దాంతో గూడూరు - సింగరాయకొండ మధ్య 127 కిలోమీటర్ల వరకు ఇప్పుడు నిరంతరాయంగా మూడవ లైన్ -సౌకర్యంతో పాటు విద్యుద్దీకరణ పూర్తి అయ్యిందన్నారు.దక్షిణ మధ్య రైల్వే అంతటా మౌలిక సదుపాయాల కార్యకలాపాల కల్పనకు అధికప్రాముఖ్యత ఇస్తున్నామని అందులో ముఖ్యంగా డబ్లింగ్-ట్రిప్లింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించింది.మన రాష్ట్రంలో విద్యుదీకరణతో పాటు ప్రధాన ట్రిప్లింగ్ ప్రాజెక్ట్ అయిన విజయవాడ -గూడూరు ట్రిప్లింగ్ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విజయవాడ- గూడూరు మధ్య గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉన్న తీరప్రాంతం వెంబడి ఉన్న ఈ సిక్షన్, దేశంలోని ఉత్తర-తూర్పు ప్రాంతాలను దక్షిణాది రాష్ట్రాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ప్యాసింజర్ ,సరకు రవాణా రైళ్లలో స్థిరమైన పెరుగుదలతో ఈ మార్గం అత్యంత రద్దీగా మారింది.ఈ కీలకమైన సెక్షన్లో రద్దీని తగ్గించేందుకు విజయవాడ- గూడూరు మూడవ లైన్ ప్రాజెక్ట్ 2015-16 సంవత్సరంలో 288 కి మీల దూరానికి సుమారు రూ.3246 కోట్లతో మంజూరు చేశారు.ఈ ప్రాజెక్టు రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ నిర్వహిస్తోంది.ఇప్పటి వరకు ఉలవపాడు- మనుబోలు మధ్య 120 కిలోమీటర్లు,చీరాల-కరవాడి మధ్య 44 కిలో మీటర్ల మేర సెక్షన్లు పూర్తిచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ మనుబోలు-గూడూరు సెక్షన్ మధ్య ట్రిప్లింగ్-విద్యుదీకరణద్యుద్దీకరణ పనులను పూర్తి చేసిన విజయవాడ డివిజన్‌లోని మొత్తం బృందాన్ని,ఆర్ వీ ఎన్ ఎల్ అధికారులను అభినందించారు.

గన్నవరం చేరుకున్న యువగళం

విశాలాంధ్ర-గన్నవరం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టి యువగళం పాదయాత్ర సోమవారం గూడవల్లి నుండి గన్నవరం చేరుకుంది. గన్నవరం టీడీపీ నాయకులు కొత్తపేట దగ్గర పాదయాత్రకు స్వాగతం పలికారు. లోకేష్ కొత్తపేట నుండి వెంకటేశ్వరస్వామి గుడి, పాత గన్నవరంలోని తిరుపతమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి గాంధీ బొమ్మ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ విభాగానికి చెందిన నాయకులు క్రేన్‌తో భారీ దండ వేశారు. గన్నవరం లాయర్లతో మాట్లాడారు. అనంతరం పాదయాత్రగా రాఫీన్‌లోని ఎస్‌ఎం కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన బసకు చేరుకున్నారు.

లోకేష్ సమక్షంలో టీడీపీలో యార్లగడ్డ

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ టీడీపీలో చేరారు. ఆయనను లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గత ఎన్నికల్లో వైసీపీ తరుపున గన్నవరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన యార్లగడ్డ ఓటమి పాలైయ్యారు. అనంతరం జరిగిన పరిణామాలతో వైసీపీలో అసంతృప్తితో కొనసాగారు. ఎట్టకేలకు వైసీపీని వదిలి సోమవారం సైకిల్ ఎక్కారు. అనంతరం లోకేష్ తో సమావేశమైన వెంకట్రావ్ సమావేశం అయ్యారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మూడవ రోజు యువగళం సోమవారం నిడమానూరు శివారు క్యాంప్ సైట్ ప్రారంభమైయింది. ముందుగా బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రతి స్టాల్ దగ్గరా ఆగి వారు ఎదుర్కుంటున్న సమస్యలు, టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాల గురించి కులవృత్తి దారుల అభిప్రాయాలను లోకేష్ తెలుసుకున్నారు.

రూ.50 లక్షలతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్

విశాలాంధ్ర-వత్సవాయి : సీఎం జగన్మోహన్‌రెడ్డిపాలనలో ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని వైద్య సేవలు మారుమూల గ్రామాలకు సైతం అందాలనే లక్ష్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పూర్తిస్థాయిలో వైద్యులను,సిబ్బందిను నియమించారు అని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం నాడువత్సవాయి గ్రామం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్లాక్ ఫ్లబిక్ హెల్త్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ - అభివృద్ధి పాలనలో ప్రభుత్వ హాస్పటల్స్ రూపురేఖలు మారుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, జడ్పిటిసి యేసుపోగు దేవమణి,ఎంపీపీ కొలుసు రమాదేవి,వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గాదేల రామారావు,సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య,సర్పంచ్లు వడ్డే పరమయ్య, కొట్టెం నరేష్,మాజీ సర్పంచ్ గుత్తా శంకరరావు, పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో 500 కంపెనీల జాబ్ మేళా

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : నిరుద్యోగులను వైకాపా ప్రభుత్వం మోసం చేసిందని రాజకీయ ప్రయోజనాలకోసం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ పేరుతో 2 లక్షల 50 వేల మంది యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆరోపించారు.సోమవారం విజయవాడలో హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఉద్యోగాల సంబరం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలసి విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన యువత అంటే ప్రపంచ దేశాల్లో ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తింపు ఉందని అయితే నేడు అందుకు విరుద్ధంగా రాష్ట్రంలోనే నిరుద్యోగ సమస్య వేధిస్తోంది,అధికారిక లెక్కల ప్రకారమే ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 13 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్టు అంచనాగా ఉందన్నారు. దశాబ్దాల నుండి రాజకీయం చేస్తున్న ప్రధాన పార్టీలు వారిని ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి,తప్ప భవితను బాధ్యత స్వీకరించడం లేదు,అందుకే రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దే మహత్తర బాధ్యతను భుజాన వేసుకున్న భారత చైతన్య యువజన పార్టీ అధ్వర్యంలో భారీ ఉద్యోగాల సంబరం నిర్వహించనుంది. మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ లో సెప్టెంబర్ 2,3 తేదీల్లో జరిగే ఇంటర్వ్యూల్లో అదే రోజు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.18 నుండి 35 సంవత్సరాల వయస్సు వారు ఎస్.ఎస్.సీ నుండి డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదివిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు అర్హతలను బట్టి రూ. 13 వేల నుండి రూ. లక్షన్నర వరకూ వేతనం లభించే ఉద్యోగాలు ఈ జాబ్ మేళాలో పొందవచ్చని చెప్పారు. దీనికి కారణం రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలంగా లేదని కాదనీ రాష్ట్రంలో అన్ని రకాల వనరులు ఉన్నప్పటికీ ప్రభుత్వ దోపిడీ, పెద్దల దోపిడీ, వేధింపుల వల్ల కావచ్చు కొత్త కంపెనీలు, పరిశ్రమలు వెనకడుగు వేస్తున్నాయన్నారు.వైకాపా నాయకుల అవినీతి,వాటాలకు భయపడి కంపెనీలు రాష్ట్రం నుంచి తరలి వెళ్ళిపోతున్నాయన్నారు.

వృద్ధాశ్రమానికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మాతృ దేవో భవ వృద్ధాశ్రమం భవన్ నిర్మాణం కోసం రూ.50వేలు విరాళం ఇచ్చారు. కోసం దాతల సహకారం ఆశ్రమం కమిటీ వారికి చెక్‌ను అందజేశారు. అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా వృద్ధశ్రమానికి మరింత సహకారం అందజేస్తామని తెలిపారు,దాతలకు ధన్యవాదాలు తెలిపిన సొసైటీ కార్యదర్శి కొండా య గుంట రాము,తొలుత దాతలను ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ కొండా య గుంట రాము,గుర్రం ఏడు కొండలు, మండ రాము,ఫణి మిత్ర బృందం,దుర్గా, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు, భూపోరాట నాయకురాలు వెంకాయమ్మ

-సంస్మరణ సభలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మైలవరం: కమ్యూనిస్టు ఉద్యమాలలో భర్త ఉలాస మల్లయ్య తో పాటు చురుకైన పాత్ర నిర్వహించిన ఆదర్శ కమ్యూనిస్టు, భూపోరాట నాయకురాలు అమరజీవి ఉలాస వెంకాయమ్మ అని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. ఈ నెల 11వ తేదీన మైలవరం మండలంలోని పోరాటనగర్ మృతి చెందిన ఉలాస వెంకాయమ్మ సంస్మరణ సభ సోమవారం పోరాటనగర్ లో మహిళా సమాఖ్య నాయకురాలు కారుమూరి రత్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీహెచ్ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మైలవరం మండలం టి గన్నవరం గ్రామంలో కమ్యూనిస్ట్ కుటుంబంలో జన్మించిన వెంకాయమ్మ జి కొండూరు మండలంలోని చిన నందిగామ గ్రామంలోని కమ్యూనిస్టు కుటుంబంలో కోడలిగా వెళ్లారని తెలిపారు. సీపీఐ, మహిళా సమాఖ్య ఉద్యమాలలో అంకిత భావంతో వెంకాయమ్మ పనిచేశారని ప్రతిష్టాత్మకంగా సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన2300 ఎకరాల పోరాటనగర్ -పర్వతాపురం భూపోరాటములో కుటుంబంతో సహా పాల్గొని అక్కడ స్థిరనివాసమేర్పాటు చేసుకుని ముందుండి పోరాడినారని ఆనాటి పోరాట సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుద్ది రమేష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గాకొటేశ్వరావు, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు బనావత్ పెద బాలు నాయక్ తదితరులు ప్రసంగించారు. ప్రత్తిపాటి ఫ్రాన్సిస్ , ఆనంద బాబు, అన్నవరపు కృష్ణ , అంగోతు నాగు, అంగోతు నాగేశు, కె గురవయ్య, భూక్య చిన తావు , భూక్య కృష్ణ ,మందా మేరీ ,బసవాని కుమారి తదితరులు నాయకత్వం వహించారు.

24న బస్సుయాత్ర-బహిరంగ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర 24వ తేదీన విజయవాడ రానున్న సందర్భంగా బస్సు యాత్రను, ధర్నా చౌక్‌లో జరిగే బహిరంసభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆటోవర్కర్స్ యూనియన్ విజయవాడ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక దాసరి భవన్‌లో సోమవారం ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజాకటక పరిపాలన కొనసాగిస్తున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ బస్సుయాత్ర 24 విజయవాడలో జరిగే స్కూటర్ ర్యాలీ ధర్నా చౌక్ లో జరిగే బహిరంగ సభలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని యూనియన్ గౌరవాధ్యక్షుడు దోనేపూడిశంకర్ విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు ఎర్రరాముడు అధ్యక్షులు వహించారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, కార్యదర్శి కొట్టు రమణారావులు మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి కార్మికులకు తూట్లు పొడుస్తున్న బీజేపీ,వైసీపీ డబుల్ ఇంజన్ సర్కారులాగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని కార్పొరేట్లకు గంప గుత్తగా దోచిపెడుతున్నారని విమర్శించారు. కేంద్రం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తుంటే మోదీకి భయపడి ప్రభుత్వం పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యేలు నోరు మెదపటం లేదన్నారు. 24న విజయవాడ వచ్చే బస్సు యాత్రలో బహిరంగ సభలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఫర్నిచర్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈమని దాము మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కార్మికుల ఉద్యమించాలని కోరారు. విజయవాడ ఆటో యూనియన్ నగర కార్యదర్శి గూడెల జనార్ధన్ మాట్లాడుతూ 24వ తేదీన విజయవాడ నగరంలో జరిగే బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయటానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల అందరం బాధ్యతలు తీసుకొని పెద్ద ఎత్తున ధర్నా చౌక్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటామన్నారు. అనంతరం సీపీఐ బస్సు యాత్ర పోస్టర్‌ను దోనేపూడి శంకర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోరే వెంకచ్చి, యూనియన్ కార్యదర్శి పి. సుబ్రహ్మణ్యంలతో పాటు నగరంలోని వివిధ ఆటో స్టాండ్‌లకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

24న బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రాన్ని రక్షించుకుందాం- దేశాన్ని కాపాడుకుందా అనే నినాదాంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 24న విజయవాడ నగరానికి వస్తున్న సందర్భంగా నిర్వహించతలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ 47 వ డివిజన్ కమిటీ సమావేశం సోమవారం ఎస్.కె.నజీర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఇసుక మాఫియా, మూడు రాజధానుల అంశంతో పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అవలంబిస్తున్న మతకలహాలు, మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక విధానాలు తదితర అంశాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు సీపీఐ బస్సు యాత్ర చేపట్టిందని తెలిపారు. ఈనెల 17నుండి సెప్టెంబర్ 8వ తేదీ తిరుపతి వరకు జరిగే బస్సు యాత్రలో ఈనెల 24వ తేదీ మన విజయవాడకు వస్తున్న సందర్భంలో భవానిపురం వెంకటేశ్వర ఫౌండ్రీ వద్దనుండి వందలాది మోటార్ సైకిల్ ర్యాలీతో ధర్నా చౌక్ రావడం జరుగుతోంది తెలిపారు. ధర్నా చౌక్ లో జరిగే బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జాతీయ కార్యదర్శి కే నారాయణతో పాటు నగర జిల్లా నాయకులు ఈ సభలో పాల్గొని కేంద్ర రాష్ట్రాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన ఈ బహిరంగ సభలో ప్రస్తావించడం జరుగుతోందని వివరించారు. సుశిక్షితులైన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఈ ర్యాలీలో బహిరంగ సభలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు డి.వి. రమణబాబు, సీనియర్ పార్టీ నాయకులు ఆర్. యాకోబు, విజన్ పార్టీ కార్యదర్శి ఆర్ మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

7వ డివిజన్‌లో:

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ 7వ డివిజర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రజాశక్తినగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాయలంలో మహిళా సమాఖ్య నాయకులు ఎ.దేవి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సీపీఐ బస్సు యాత్రలో భాగంగా 24వ తేదిన నగరంలో జరిగే స్కూటర్ ర్యాలీని, బహిరంగ సభను విజయవంతం చేయటానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. బైక్ ర్యాలీలో యువ కార్యకర్తలను, బహిరంగ సభకు, మహిళలను, పురుషులతో పెద్ద సంఖ్యలో తరలించాలని కోరారు. డివిజన్ ఇన్‌చార్జ్ అప్పురబోతు రాము మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇంటింకీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి బహిరంగ సభకు రావాలని ప్రజలను ఆహ్వానించాలని చెప్పారు. 7వ డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు మాట్లాడుతూ డివిజన్ నుంచి ప్రజలను తరలించటానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ప్రచారానికి అవసరమైన సరంజామాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. డివిజన్‌లో పార్టీ బలోపేతం, నిర్మాణంలో భాగంగా జి.కోటేశ్వరరావు సమక్షంలో కొత్తగా ఇద్దర్ని కమిటీలోకి తీసుకున్నారు. సరికొండ వీరాంజనేయరాజు, బద్దా మాణిక్యంలను జాయింట్ సెక్రటరీలుగా సమావేశంలో ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బి.శాంత, పూసర్ల శ్రీనివాసరావు, కొల్లి రమణ, గుబ్బల శివ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ(తిరువూరు) : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ ఈనెల 17 తేదీన సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 24వ తేదీన రెడ్డిగూడెం, మైలవరం రానున్న సందర్భంగా చలో మైలవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి నాగుల్ మీరా విజ్ఞప్తి చేశారు. తిరువూరు సీపీఐ కార్యాలయం సుంకర వీరభద్ర భవన్‌లో సోమవారం బస్సు యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగూల్ మీరా మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం రైతు సంక్షేమం నాణ్యమైన విద్యా ఉద్యోగాలు అవినీతి రహిత పాలన కోసం ప్రజలు చైతన్యవంతులు కావాలనిన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచాలని రైతన్న గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైసీపీ పార్టీలు ప్రజా సమస్యలను విస్మరించాయని ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా నవ్వుల పాలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి నిజంగా ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదని సంక్షేమం పేరుతో ప్రజలకు ఇచ్చేది గోరంత దోచేది కొండంతగా ఉందని ఆరోపించారు. సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని సర్‌చార్జీ ఇంధన సర్దుబాటు చార్జీ, కస్టమర్ చార్జీ తదితర పేర్లతో దాదాపు రూ. 50 వేల కోట్ల కరెంటు చార్జీలు గుడిబండను ప్రజల మీద మోపిందన్నారు. ఆస్తి పన్ను చెత్త పన్ను నీటి పన్నులు పెంచి ప్రజల జేబులు కొల్లగొట్టారని విమర్శించారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని హామీ అటకెక్కిచ్చి, సొంత బ్రాండ్ల ద్వారా లిక్కర్ ఆదాయాన్ని భారీగా వైసీపీ ప్రభుత్వం పెంచిందని మండిపడ్డారు. పేదలకు జగనన్న ఇళ్ల నిర్మాణం పునాదులు కూడా నోచుకోలేదన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బస్సు యాత్ర ద్వారా ప్రచార జాత నిర్వహిస్తూ ఈనెల 24వ తేదీన మైలవరం రానున్న బస్సు జాతను పెద్ద సంఖ్యలో అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె.నాగుల మీరా కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సత్యం, శ్రీను, సురేష్ , చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పాత ఆసుపత్రిలో మౌలికవసతులు కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడలో పాత గవర్నమెంట్ ఆసుపత్రి నిర్లక్ష్యానికి స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైఫల్యమేనని మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. పాత గవర్నమెంట్ హాస్పిటల్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఏఐవైఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో బందర్ రోడ్, కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా దుర్గాంబ మాట్లాడుతూ పాత గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు కనీస వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నమెంట్ హాస్పటల్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని విమర్శించారు. ఆసుపత్రిలో ఒక మంచం పై ఇద్దరు బాలింతలను ఉంచటం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణ అన్నారు. ఈ విషయంపై సూపరింటెండెంట్ ని కలవగా రోజుకి 350 మంది గర్భిణీ స్త్రీలు వస్తున్నారని ఆస్పత్రిలో 150 పడకలకు పరిమితమైందని తెలుపుతూ, మేము ఏమి చేయాలనే ధోరణిలో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పాత ప్రభుత్వాసుపత్రిని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం గోవిందరాజులు మాట్లాడుతూ 2018లో ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి పిల్లల విభాగానికి 2018 లో 19 కోట్లు శాంక్షన్ చేస్తే, నేటికీ ఆ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించక పోవటం దుర్మార్గమన్నారు. ఆసుపత్రి ప్రహరీ గోడ పడిపోయి ఆరు నెలలు గడుస్తున్నా..కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మాణం చేపట్టకపోవడం నిర్లక్ష్యం కాదాని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు కేటాయించలేకపోవటం నిర్లక్ష్యానికి కారణమన్నారు. అభివృద్ధి కమిటీ ఉండి కూడా నిర్లక్ష్యానికి గురవుతా ఉంటే, కమిటీ ఉండి ఏం ప్రయోజనమని ఎద్దేవా చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఆసుపత్రి మౌలిక సదుపాయాల కోసం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. లేనిపక్షంలో అన్ని ప్రజా సంఘాలతో కలిసి ముఖ్య మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, నగర ఉపాధ్యక్షులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, బంక శివకుమార్, ఏ రామకృష్ణ, దిబ్బడి శివ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, నగర నాయకులు సితారావమ్మ, దుర్గాసి రమణమ్మ, అండిమాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి'

విశాలాంధ్ర-నందిగామ: 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' అంటూ ఈనెల 17 తేదీన సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 24వ తేదీన విజయవాడ రామన్న సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా చందర్లపాడు మండలం విపరింతలపాడు గ్రామంలో స్థానిక శాఖ కార్యదర్శి షేక్ బాబుతో కలిసిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం రైతు సంక్షేమం నాణ్యమైన విద్యా ఉద్యోగాలు అవినీతి రహిత పాలన కోసం ప్రజలు చైతన్యవంతులు కావాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచాలని రైతన్న గిట్టుబాటు ధర కల్పించాలని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి పార్టీలు ప్రజా సమస్యలను విస్మరించాయి ఏపీలో అభివృద్ధి అటకెక్కింది వ్యవసాయ పారిశ్రామిక నీటిపారుదల రంగాలు నిర్వీరమయ్యాయి దాదాపు పదివేల కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అమరావతి రాజధాని విధ్వంసం చేయాలనే దుష్ట తలంపుతో ప్రభుత్వం పాలన సాగిస్తోంది ప్రజాస్వానికి జీవోలు తీసుకువస్తూ పెట్రోల్ డీజిల్ వంటగ్యాసులపై అధిక పనులు విధించి జనం నడ్డి విరుస్తోందన్నారు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ కార్మికుల సంక్షేమ నిధులను ఇతర రంగాలకు మళ్లించి భవన నిర్మాణ రంగం కుదేలైంది అన్నారు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంచే నూతన ప్రత్యామ్నాయలను చూడాలని ఆ దిశగా భారత కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నందిగామ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు(అంజి) నందిగామ పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య ఖమ్మం పల్లి గిరిబాబు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): విద్యార్థులకు (100 మంది కి) స్టీల్ భోజనం ప్లేట్స్, నోటుబుక్స్, స్కేల్స్, పెన్సిల్స్, రబ్బర్లు, చాక్లేట్లు, డ్రై ఫ్రూట్స్, బాల్స్, అరటిపళ్ళు, పిల్లలకు పంపిణీ జరిగింది. అనంతరం పిల్లలకు, స్కూల్ స్టాఫ్ కి, టీచర్స్ కి 120 మందికి భోజనం ఏర్పాటు చేశారు. కొరగంజి భాస్కరరావు, పిళ్ళా అమితవిక్రమ్ ఆధ్వర్యం లో సోమవారం విజయవాడ వన్ టౌన్ కే ఎల్ రావు నగర్ పుచ్చలపల్లి లీల సుందరయ్య స్కూల్ నందు కీ ఎశేఎం కొరగంజి భ్రమరాంబ 53 వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిళ్ళా పావని పల్లవి, కొరగంజి ప్రభాకర్ రావు(భాను), పోతిన వరప్రకాష్, బంక హనుమంతరావు, యిది ఎల్లారావు, దేరంగుల రమణారావు, కొరగంజి వెంకట రమణ, పెద్దపూడి వెంకట్రావు, బాయన అచ్చుత్, భోగవల్లి తులసి రావు, వడిపిన శివ, శీరం నాగమల్లేశ్వరరావు, కుంభ నాగేశ్వరరావు, కొరగంజి శ్రీనివాసరావు, పొట్నూరి ప్రకాష్, ముదిలి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా ఒకరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్షౌర వృతి దారుడు అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ ఘటన సోమవారం విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విద్యాధరపురంకు చెందిన సూరిబాబు(55) భవానీపురం బ్యాంక్ సెంటర్‌లో క్షౌర వృతి దుకాణం నిర్వహిస్తున్నారు. సాయంత్రం పున్నమి ఘాట్‌లో స్నానం కోసం వెళ్లారు. స్నానం చేసిన తరువాత బడ్డుకు చేరుకున్నాడు. కొంత అస్వస్థతతో అక్కడే మృతి చెందారు. ఘటన స్థలానికి భవానీపురం పోలీసులు చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మాదు శ్రీనివాసరావుకు వైద్య ఖర్చుల నిమిత్తం పార్టీ గ్రామశాఖ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఇటీవల జరిగిన తొమ్మిదో వార్డు ఉప ఎన్నికలో అభ్యర్థి వల్లూరు వెంకట శివ విజయం కోసం కష్టపడి పని చేసిన మాదు శ్రీనివాసరావు స్వల్ప అస్వస్థకు గురయ్యారు. వైద్య చికిత్స అనంతరం డిశ్చార్జి అయిన శ్రీనివాసరావును పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాదు శివరామప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు, పంచాయతీ 7వ వార్డు సభ్యుడు గంపా శ్రీనివాస్ యాదవ్, 9వ వార్డు సభ్యుడు వల్లూరు వెంకట శివ సోమవారం పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను నాయకులు శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు గన్నవరం నియోజకవర్గం నాయకుడు పామర్తి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సుయాత్ర జయప్రదానికి
పార్టీ శ్రేణుల కసరత్తు

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యం చేసేందుకు సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్సును విజయవంతం చేయటానికి నగరంలోని పార్టీ శ్రేణులు కసరత్తును ముమ్మరం చేశారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను నగరంలో 24న జరిగే బహిరంగ సభకు రావాలని ఆహ్వానిస్తున్నారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఎర్రజెండాలు, పార్టీ తోరణాలతో స్వాగత సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా, నగర స్థాయిలలో సమావేశాలు నిర్వహించిన బస్సు యాత్ర రూట్ మ్యాప్, బహిరంగ సభ, ప్రచారం చేసే విధానం, వేదిక వంటి అంశాలపై చర్చించి డివిజన్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి నాయకులకు బాధ్యతలను అప్పగించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ బస్సు యాత్ర మోదీకి వత్తాసు పలుకుతున్న పాలక పక్షానికి, ప్రధాన ప్రతిపక్షాలకు ఒక హెచ్చరికగా మారింది. కమ్యూనిస్టు పార్టీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీ సిద్ధాంతాన్ని ప్రజలకు మరోసారి వివరించటం, పార్టీని బలోపేతం చేయటానికి ఈ బస్సు యాత్ర తోడ్పడనుంది. సీపీఐ రాష్ట్ర మహాసభలు, జాతీయ మహాసభలు జరిగి ఏడాది కావస్తున్న సందర్భంగా జాతీయ నాయకులతో పాటు, రాష్ట్ర నాయకత్వం 26 జిల్లాల్లో పర్యటిస్తుండటంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని పెంపొందించనుంది.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. **FEDVIZ0HL0494100** 1. శ్రీమతి షేక్ షర్మిలా పాషా, భర్త షేక్ ఎస్.జె పాషా (రుణగ్రహీత) ఫ్లాట్ నెం.303, సాయి రాజేశ్వరి రెసిడెన్సీ, వుడా తారకరామ ఎన్‌క్లేవ్ లేన్, సుబ్రమణ్యస్వామి దేవాలయం దగ్గర, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 530009. 2. శ్రీ ఎస్.ఎస్.జె పాషా, తండ్రి జానీ బాషా షేక్ (సహ-రుణగ్రహీత) ఫ్లాట్ నెం.303, సాయి రాజేశ్వరి రెసిడెన్సీ, వుడా తారకరామ ఎన్‌క్లేవ్ లేన్, సుబ్రమణ్య స్వామి దేవాలయం దగ్గర, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 530009. 3. ఎం/ఎస్. టెకర్‌డెంట్ ఇన్నోవేషన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని భాగస్వామి షేక్ షర్మిలా పాషా (సహ రుణగ్రహీత) డి.నం. 38-19-41/3/1, ఎఫ్ఎఫ్ మరియు రెండవ అంతస్తు, జ్యోతి నగర్, మర్రిపాలెం గ్రామం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 530018. మరియు డి.నం.20-8-8ఏ/2ఎఫ్2, అసెస్‌మెంట్ నం.1073065104, ఆనంద విహారి ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2 రెండవ అంతస్తు టి.ఎస్.నం108/2, ఫ్లాట్ నెం-19 భాగం, అయోధ్యనగర్, విజయవాడ, విలేజ్ పోర్షన్ కృష్ణా, ఆంధ్రప్రదేశ్- 520003 నందు కూడా.	ఎ-షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్స్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, అయోధ్యనగర్, విజయవాడ గ్రామ భాగం ఆర్.ఎస్.నం.108/2, ప్లాట్ నం.19 (భాగం) ఆధారంగా ఉన్న 333.33 చదరపు గజాల స్థలం. హద్దులు: తూర్పు: వి.నాగేశ్వరరావు ఆస్తి-40.0 అ॥లు, దక్షిణం: నెమలికంటి కేశవరావు ఆస్తి-75.0 అ॥లు, పడమర: మున్సిపల్ రోడ్డు-40.0 అ॥లు, ఉత్తరం: శక్తి టవర్స్ ఆస్తి-75.0 అ॥లు. ఈ సరిహద్దుల మధ్య 333.33 చదరపు గజాల విస్తీర్ణం నుంచి 28.0 చదరపు గజాలు లేదా 23.41 చదరపు మీటర్ల అవిభాజ్య ఉమ్మడి వాటా మాత్రమే. బి-షెడ్యూల్: ఎ-షెడ్యూల్ మొత్తం స్థలంలో 'ఆనంద విహారి' పేరుతో నిర్మించిన గ్రూప్‌హౌస్‌లో రెండవ అంతస్తులో డోర్ నం.20-8-8ఏ/2ఎఫ్2తో ఉన్న ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-3 యొక్క ఆస్తి, దక్షిణ: ఓపెన్ టు స్కై, పడమర: స్టెయిర్ కేస్ మరియు ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1, ఉత్తరం: ఉమ్మడి కారిడార్. **షేక్ షర్మిల పాషా సొంత ఆస్తి.**	**తేదీ: 16.08.2023** తేదీ: 11.08.2023 నాటికి రూ. 26,56,768.05/- (ఇరవై ఆరు లక్షల యాభైఆరు వేల ఏడువందల అరవై ఎనిమిది రూపాయల ఐదు పైసలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 05-07-2023**

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది.
ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు.
ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

తేదీ : ఆగస్టు 22, 2023
ప్రదేశము : విశాఖపట్నం, విజయవాడ

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

Document Lost

I **Varanasi Rama Krishna,** Son of **Sathya Narayana,** resident of PantaKalava Road, Auto Nager, Vijayawada. I have lost the land documents original Sale deed bearing **No. 3376/2002,** the said deed executed by the Vinoothna Homes Pvt Ltd, which is stands in the name of my father **Varanasi Sathya Narayana,** while traveling along with original documents from Vijayawada to Bantumilli at bus stand Center on **10-08-2023,** if any-one found please contact at above address or please contact
cell. No. 8985073545.

ప్రకటన

నా క్లయింటు అయిన **అదుసుమిల్లి శివ ప్రమోద్, తండ్రి శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెం. 103, ప్రశాంతినగర్, ఐటిఐ రోడ్డు, విజయవాడ వారి నుండి సంజాయిషి పొంది తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ వారి ఇంటినుండి అనగా ప్రశాంతినగర్ నుండి విజయవాడ సిద్దార్ధ ఆర్ట్స్ & సైన్స్ కాలేజీ సెంటర్‌కు వెళ్ళుచుండగా **ది. 16-8-2023వ తేదీన షుమారు ఉదయం 10.00గం॥ల** సమయంలో వారికి సంబంధించిన ఆస్తి డాక్యుమెంట్లను జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యంలో సదరు డాక్యుమెంట్ల కవరు పోయినది. దస్తావేజుల వివరాలు **1.** విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. **1465/2004, 2.** విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. **2603/2006** అను దస్తావేజులు ఒరిజినల్స్ పోయినవి.

కావున ఎవరికైనను సదరు దస్తావేజులు దొరికినచో ఈ క్రింది అడ్రస్సునకు తెలియజేయగోరుచున్నాము.

వి. ఉదయభాను, బి.ఎల్., జె.డి.సి.,
అడ్వకేట్ & నోటరీ, డోర్ నెం. 40-9-54,
కళానగర్, విజయవాడ - 520 010.
విజయవాడ, తేది : 22-8-2023